క్లుప్తంగా

పనుల్లో నాణ్యత పాటించాలి



పనులు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ స్వరూపారాణి

చేర్యాల(సిద్దిపేట): మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో కాంట్రాక్టర్ నాణ్యత పాటించేలా చూడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి మున్సిపల్ ఏఈ శ్రీకాంత్‌కి సూచించారు. బుధవారం పట్టణ పరిధిలోని 9వ వార్డులో కొనసాగుతున్న సీసీడ్రెయిన్ పనులను కమిషనర్ రాజేంద్రకుమార్‌తో కలిసి పరిశీలించారు. ఆమె వెంట స్థానిక నాయకులు, సిబ్బంది ఉన్నారు.

వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులు ప్రారంభం

తొగుట(దుబ్బాక): మండల కేంద్రంతో పాటు బండారుపల్లి గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌ల నిర్మాణానికి సర్పంచ్‌లు కొండల్‌రెడ్డి, శారదారఘోత్తంరెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. రూ.18లక్షల వ్యయంతో 60వేల లీటర్ల ట్యాంక్‌లు నిర్మించనున్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు బాల్‌రాజు, రమేశ్‌ముదిరాజ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కూరగాయలతో భారతదేశ చిత్రం



గజ్వేల్‌రూరల్: వివిధ రకాల కూరగాయలతో భారతదేశ చిత్రాన్ని రూపొందించి అందరి మన్ననలు అందుకుంటున్నాడు కళారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ రకాల కూరగాయలతో 11 అడుగుల పొడవు, 8అడుగుల వెడల్పుతో పట్టణంలోని రామకోటి కార్యాలయంలో భారతదేశ రూపాన్ని చిత్రించానని తెలిపారు.

విద్యార్థులకు డిజిటల్ బుక్స్ అందజేత



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బాలకిషన్

బెజ్జంకి(సిద్దిపేట): ప్రతీ విద్యార్థిపై పర్యవేక్షణ ఉండాలనే స్మార్ట్ స్టడీ నిర్వహిస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం మంత్రి హరీశ్‌రావు సొంత ఖర్చులతో ముద్రించిన డిజిటల్ కాంటెంట్ బుక్స్‌ను బుధవారం బెజ్జంకి మోడల్ పాఠశాల విద్యార్థులకు అందజేశారు. ఎంపీపీ లింగాల నిర్మల, ఎంపీడీఓ రాము, ఎంఈఓ పావని, సర్పంచ్ ద్యావనపెల్లి మంజుల, ప్రిన్సిపాల్ హర్జిత్‌కౌర్, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, ఎంపీటీసీ శారద, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ



ఆస్పత్రిలో పండ్లు అందజేస్తున్న నాయకులు

కోహెడ(హుస్నాబాద్): మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పెరియాల రవీందర్‌రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల, యువత విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ప్రైవేట్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ ఖాదీర్, తిప్పారపు నాగరాజు, జాలిగం శంకర్, బాల్‌రెడ్డి, వెంకటస్వామి పాల్గొన్నారు.

కోటిలింగేశ్వరస్వామి ఆలయ హుండీ లెక్కింపు

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని ప్రముఖ శైవక్షేత్రం ఉమాపార్థీవ కోటిలింగేశ్వరస్వామి ఆలయ హుండీలను బుధవారం లెక్కించారు. 2022 అక్టోబర్ 21 నుంచి 2023 జనవరి 25 వరకు భక్తులు స్వామివారి ఆలయంలో హుండీలో వేసిన కానుకలను దేవాదాయశాఖ సూపరింటెండెంట్ శివరాజు పర్యవేక్షణలో లెక్కించారు. మూడు నెలలకు గాను స్వామివారి హుండీ ఆదాయం రూ.2,01,824 వచ్చింది. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు తడ్కమడ్ల ఈశ్వరయ్య, కార్యనిర్వహణ అధికారి రవికుమార్, ఆలయ ధర్మకర్తలు, అర్చకులు, ఉద్యోగులు, భక్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ అభివృద్ధికి కృషి

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపల్ అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తానని ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డుకు చెందిన నూతన సంవత్సర కేలండర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు వంశీకృష్ణాగౌడ్, కౌన్సిలర్లు, ఏఎంసీ వైస్ చైర్మన్ పద్మయ్య, వార్డు అధ్యక్షులు ఉన్నారు.

ఓటుతో ప్రజాస్వామ్య పరిరక్షణ

జిల్లా వ్యాప్తంగా జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ



దుబ్బాకలో వృద్ధులను సన్మానిస్తున్న చైర్‌పర్సన్ వనిత



గజ్వేల్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో..



మద్దూరు(హుస్నాబాద్): గ్రామ పంచాయతీ ఆవరణలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్, స్థానికులు



పాలమాకులలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హుస్నాబాద్: ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో బుధవారం జాతీయ ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ నల్లా రాంచంద్రారెడ్డి మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటును అమ్ముకోకుండా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగాం అధికారి కర్ణాకర్, అధ్యాపకులు రవీందర్, సదానందం, లక్ష్మయ్య, స్వరూప, కవిత, సంపత్, రాజేంద్రప్రసాద్, విద్యార్థినులు ఉన్నారు.

ఓటు వేయడం ప్రతీ పౌరుడి బాధ్యత

గజ్వేల్‌రూరల్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతీ పౌరుడి బాధ్యత అని గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఏ.శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పీవీ ఉమశశిలు వేర్వేరుగా పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర ఎడ్యుకేషన్ హబ్‌లోగల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బాలికల ఎడ్యుకేషన్ హబ్‌లోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటు హక్కు నమోదు, వినియోగంపై బుధవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నూతన ఓటరుగా నమోదు చేసుకున్న విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. అదే విధంగా బాలికల హబ్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా కళాశాలలు, పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వజ్రాయుధం

దుబ్బాకటౌన్: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధంతో సమానమని దుబ్బాక మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక తహసీల్దార్ కార్యాలయం వద్ద 80సంవత్సరాలు నిండిన వృద్ధులను సన్మానించారు. అంతకుముందు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సలీమియా, కమిషనర్ గణేశ్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు, కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

మద్దూరు(హుస్నాబాద్): మండల వ్యాప్తంగా జాతీయ ఓటర్ల దినోత్సవం రెవెన్యూ అధికారులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భూపతి ఆధ్వర్యంలో బుధవారం స్థానికులతో కలిసి ఓటరు నమోదుపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం సీనియర్ ఓటరు అయిన గ్రామ సర్పంచ్ కంఠారెడ్డి జనార్దన్‌రెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఆర్ఐ రమేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రెవెన్యూ అధికారులు,బీఎల్‌వోలు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని కోరుతూ రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రధానోపాధ్యాయులు, బీఎల్‌ఓలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

దుబ్బాక: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని రాయపోల్ ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్ అన్నారు. రాయపోల్ మండల కేంద్రంలో మానవహారం నిర్వహించారు. అనంతరం వృద్ధులకు శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ ఇప్ప లక్ష్మి, తహసీల్దార్ సహదేవ్, ఎంపీడీఓ మున్నయ్య, సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి, తదితరులున్నారు.

దౌల్తాబాద్‌లో

18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని దౌల్తాబాద్ మండల విద్యాధికారి నర్సవ్వ అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వృద్ధులను సన్మానించారు.

సిద్దిపేటఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో మాక్ పోలింగ్, ఓటు నమోదుపై అవగాహన తదితర ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు ఓటరు దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ ప్రసాద్, మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీతారాములు, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణరెడ్డితో పాటు ఆయా కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆస్తి పన్నులు తగ్గించాలి



మాట్లాడుతున్న నాయకులు

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల మున్సిపల్ పరిధిలో వసూల్ చేస్తున్న ఆస్తి పన్నులను వెంటనే తగ్గించాలని కోరుతూ బుధవారం అఖిలపక్షం, జేఏసీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ నిర్వహించి, కమిషనర్ రాజేంద్రకుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా పలువురు జేఏసీ, అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా మున్సిపాలిటీల్లో లేని విధంగా చేర్యాల మున్సిపాలిటీలో అధిక ఇంటి పన్నులు వసూలు చేయడం సరికాదన్నారు. మున్సిపల్ పరిధిలోని శివారు ప్రాంతాల్లో నివాసముంటున్న నిరుపేద కుటుంబాల ప్రజలు పన్నులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్నారన్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి పాతపద్ధతిలో పన్ను వసూలు చేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పట్టణ ప్రజలను ఏకంచేసి అఖిలపక్షం, జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం, జేఏసీ నాయకులు పరమేశ్వర్, మల్లారెడ్డి, ఆగంరెడ్డి, శ్రీనివాస్, నర్సింగరావు, యాదయ్య, అశోక్, లింగం, యాదగిరి, సురేష్, భాస్కర్‌రెడ్డి, సంజీవులు, బాల్‌నర్సయ్య, సత్యనారాయణ, ప్రసాద్, కళావతి, నర్సింహ్మారెడ్డి, చిరంజీవులు, భూమయ్య, సుదర్శన్, మల్లేశం, శశిధర్, నర్సింహ్మాచారి, రాజిరెడ్డి, జాషువా, సంజయ్, ప్రశాంత్, శంకరయ్య, సురేందర్ పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



సిద్దిపేటజోన్: శిబిరంలో వివరాలు తెలుసుకుంటున్న మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి

అక్కన్నపేట(హుస్నాబాద్): కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా అక్కన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని బుధవారం డీపీఓ దేవకీదేవి సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ సౌమ్య, ఎంపీడీఓ కొప్పుల సత్యపాల్‌రెడ్డి, ఎంపీఓ రవికుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణి అన్నారు. బుధవారం 2వ వార్డు పరిధిలో ఏర్పాటు చేసిన శిబిరాన్ని వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్ చెవిటి లింగంతో కలిసి ప్రారంభించారు. ఆమె వెంట కమిషనర్ రాజేంద్రకుమార్, కౌన్సిలర్ నరేందర్, మేనేజర్ ప్రభాకర్, నాయకులు, వైద్యులు తదితరులున్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ శిబిరాల్లో పరీక్షలు చేయించుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కంటి వెలుగు జిల్లా మానిటరింగ్ అధికారి, సిద్దిపేట జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సరోజ సూచించారు. బెజ్జంకి, బేగంపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ఆమె సందర్శించారు. పరీక్షల నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ దమ్మని రాజు, వైద్యాధికారి వినోద్‌బాబ్జి, ఎంపీఓ విష్ణు, బేగంపేట సర్పంచ్ సంజీవరెడ్డి, కార్యదర్శి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటజోన్: ప్రజలకు వైద్య సిబ్బంది ఓపికతో పరీక్షలు నిర్వహించి తగు సూచనలు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని ఆయా వార్డులో జరుగుతున్న రెండో విడత కంటి వెలుగు శిబిరాలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ అధికారులు మహేష్, శ్రీనివాస్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గజ్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు రాజిరెడ్డిపల్లిలో ప్రారంభమైన కంటివెలుగు కార్యక్రమాన్ని గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విద్యాధర్‌తో కలిసి కంటివెలుగు శిబిరంలో అందుతున్న వైద్యసేవలపై సిబ్బంది అడిగి తెలుసుకున్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని ఆకారం, అప్పనపల్లి, చిట్టాపూర్ గ్రామాల్లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాలను జెడ్పీ సీఈఓ రమేశ్ పరిశీలించారు. ఎంత మందికి కంటి పరీక్షలు చేశారని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఎంపీడీఓ భాస్కరశర్మ, తదితరులు పాల్గొన్నారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి కృషి



ఉత్పత్తిదారుల సంఘాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): రైతులు ఉత్పత్తిదారుల సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మారం గ్రామంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ప్రారంభించి మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులంతా కలిసి రైతు ఉత్పత్తిదారుల సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమన్నారు. ప్రతీ రైతు సంఘంలో సభ్యత్వం తీసుకుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు అందించే రాయితీ అవకాశం ఉంటుందన్నారు. నాణ్యత గల ఎరువులు, విత్తనాలు, మందులు అందుతాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్, కొరివికృష్ణ ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు, పీఏసీఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆంజనేయులు, కో ఆప్షన్ సభ్యులు నర్సింహ్మారెడ్డి, నరేష్, పీర్లపల్లి సర్పంచ్ యాదవరెడ్డి, ఆత్మ డైరెక్టర్ ఐలం, ఏకలవ్య ఫౌండేషన్ సీఈఓ రాజేందర్‌రెడ్డి, తిరుపతి, సతీష్ పాల్గొన్నారు.

'ఎమ్మెల్యే ముత్తిరెడ్డిని విమర్శించడం సరికాదు'

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర అభివృద్ధి నిరోధకులుగా మారిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని విమర్శించే అర్హత లేదని బీఆర్ఎస్ యూత్ 4 మండలాల ఇన్‌చార్జి శివగారి అంజయ్య అన్నారు. బుధవరం పట్టణ కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్రం నిధులు ఇవ్వక పోవడంతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామంటూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి వ్యాఖ్యలపై రాద్ధాంతం చేయడం సిగ్గుచేటన్నారు. ఎమ్మెల్యేను అడ్డుకుంటామంటున్న బీజేపీ, కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ కార్యకర్తలు గ్రామాల్లో అడుగు కూడా పెట్టనివ్వరన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు యాట భిక్షపతి, ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల సాయికిరణ్, మల్లన్న ఆలయ మాజీ డైరెక్టర్ చింతల పరశురాములు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేత



శుభలేఖ అందిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు దంపతులు

సిద్దిపేటజోన్: ఫిబ్రవరి 3న సిద్దిపేటలో జరిగే తన కుమారుడు సాయి వివాహ వేడుకకు కుటుంబ సమేతంగా హాజరుకావాలని సిద్దిపేట మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులరాజనర్సు సీఎం కేసీఆర్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. బుధవారం ప్రగతి భవన్‌లో సీఎంను కలిసి చైర్మన్ దంపతులు శుభలేఖ అందించారు. అనంతరం మంత్రి హరీశ్‌రావును ఆయన నివాసంలో కలిసి కుమారుడి పెళ్లి పత్రిక అందించి ఆహ్వానించారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పందిల్ల మహాలింగేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి ఎన్ఆర్ఐ సబితాకిషన్‌రెడ్డి రూ.1,00,116లు విరాళం అందించినట్లు సర్పంచ్ రమేశ్ తెలిపారు. నగదును బుధవారం అలయ కమిటీ సభ్యులకు అందించారు. పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు.

వైభవంగా అనంతమహాలక్ష్మి ఆలయ వార్షికోత్సవాలు



భక్తులకు అనుగ్రహ భాషణం చేస్తున్న మాధవానంద సరస్వతీ స్వామిజీ

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్ అనంతమహాలక్ష్మి ఆలయంలో బుధవారం 22వ వార్షికోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో గణపతి హోమం, మూలమంత్ర హవనంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. సువాసినిలతో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమం కనుల పండువగా జరిగింది. వేదపండితులు జయరామశర్మ, రామకృష్ణశర్మల ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. భక్తులు దైవనామస్మరణను వీడొద్దని, సకల సంపదలకు భగవంతుడి అనుగ్రహమేనని శ్రీశ్రీశ్రీ రాంపూర్ పీఠాధిపతి మాధవానంద సరస్వతీ స్వామిజీ అన్నారు. ఉత్సవాల్లో పాల్గొని భక్తులకు స్వామిజీ అనుగ్రహ భాషణం చేశారు.

నాణ్యత ప్రమాణాలు తప్పనిసరి

దుబ్బాక: నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే కాంట్రాక్టర్‌పై చర్యలు తప్పవని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 12వ వార్డులో రూ.5లక్షలతో నిర్మిస్తున్న ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థినీ విద్యార్థులకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
2022-23 అడ్మిషన్స్ ప్రారంభమైనవి | హాస్టల్ వసతి కలదు
2021-22 విద్యా సంవత్సరంలో 50% సీట్లు సాధించిన విద్యా సంస్థ
విద్య నవోదయ కోచింగ్ సెంటర్
హైదరాబాద్ రోడ్, మంత్రిగారి కార్యాలయం ఎదురుగా, SBI ప్రక్కన, సిద్దిపేట-502103.
Cell: 8985555667, 9440915858

HAPPY REPUBLIC DAY
సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థినీ విద్యార్థులకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
క్రాంతి కోచింగ్ సెంటర్
మైత్రివనం, HYD రోడ్ - సిద్దిపేట
9666568886 / 9666133322

HAPPY REPUBLIC DAY
సిద్దిపేట జిల్లా ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు, పోషకులకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
L.L.M Management Quota
Seats Available
Cont: 9912911688
VINAYAKA GROUP OF INSTITUTIONS
Vill: Thimmareddyaplly, M: Kondapaka, Dist.: Siddipet. Cont: 9912911688

HAPPY REPUBLIC DAY
సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థినీ విద్యార్థులకు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
MAHATHI VIDYANIKETAN HIGH SCHOOL
Pidiched Road, Gajwel, Siddipet Dist.
Ph: 8639701282, 9989503269, 9866564810

గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
సిద్దిపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, అధ్యాపకులకు, పోషకులకు, సిబ్బందికి, అధికారులకు, గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
VIKAS HIGH SCHOOL
పొన్నాల, సిద్దిపేట
Contact :9848650773, 9912219239

HAPPY REPUBLIC DAY
సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలకు, మా విద్యార్థినీ విద్యార్థులకు, వారి పోషకులకు, అధ్యాపకులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
"We SPEAK only ENGLISH in our Campus"
STEPHEN'S HIGH SCHOOL
(Recognised by the Govt. of T.S.)
NURSERY to CLASS X (E.M.)
GADICHERLAPALLY, SIDDIPET.
Cell: 7382983777, 9346114183

గణతంత్ర దినోత్సవ & వసంత పంచమి శుభాకాంక్షలు
సిద్దిపేట పట్టణ పరిసర ప్రాంత ప్రజలకు, విద్యార్థినీ విద్యార్థులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మా విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు
గణతంత్ర దినోత్సవ మరియు వసంత పంచమి శుభాకాంక్షలు
MERIDIAN HIGH SCHOOL
CBSE & STATE SYLLABUS - SIDDIPET
Branch -1: Nursery to X Class, Ensanpally Bypass Road, Near Komaticheruvu, Siddipet. Ph: 8977230699
Branch -2: Nursery to VII Class, Opp. BMR Degree & P.G. College, Hyderabad Road, Siddipet. Ph: 9866231699
BMR DEGREE & P.G. COLLEGE
BMR B.Ed COLLEGE
SIDDIPET & GAJWEL